విలేఖర్లు కావలెను

జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జిల్లాలకు బ్యూరోలు, స్టాప్ రిపోర్టర్లు, ఆర్ సి ఇన్చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.

సంప్రదించ వలసిన నెంబర్:

7095999737,9908103501



PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:06 ఎడిటర్: రాపోలు లింగస్వామి 06-09 -2026 ఆదివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00


## ’నాకు సంస్కారం ఉంది కాబట్టే.. మీరు రోడ్ల మీద తిరుగుతున్నారు’..

సూర్యాపేట (లోకంతీరు)‘రేవంత్‌కి సంస్కారం ఉంది కాబట్టే.. మీరు ఇంకా రోడ్ల మీద తిరుగుతున్నారు’ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కెటిఆర్ పై ఫైరయ్యారు. శనివారం నకిరేకల్ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ మాట్లాడుతూ.. కెటిఆర్, బిఆర్ఎస్ నాయకులపై విరుచుకుపడ్డారు. నాలుగు ఇంగ్లీష్ ముక్కలు వచ్చినంత మాత్రాన గొప్పోడివా అంటూ కెటిఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘సభకు రా మాట్లాడుదాం..నీ సంస్కారం ఏంటో నా సంస్కారం ఏంటో చూసుకుందాం’ అని మండిపడ్డారు. ఔటర్ రింగ్ రోడ్డు అమ్ముకుని వేల కోట్లుదిగమింగి కుర్చీ దిగి వెళ్లిపోయాడని విమర్శిం చారు. “కొంతమంది సన్నాసులు పథకాలు ఫెయిల్ అయ్యాయని ఊరూరా తిరుగుతున్నారు. ఏది పడితే అది మాట్లాడుతూ ప్రజాపాలనను గుడ్డిగా విమర్శిస్తున్నారు. ఆనాటి పదేళ్ల పాలనను.. ఈనాటి వెయ్యి రోజుల పాలనను చూడండి. వెయ్యి రోజుల ప్రజా పాలనను బేరీజు వేయండి. గత సర్కారు అమలు చేసిన పథకాలను ఈ సర్కారు ఏనాడైనా రద్దు చేసిందా. వెయ్యి రోజుల్లో గొప్ప పథకాలను అమలు చేశాం. 2034 కల్లా కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించాం. 25 లక్షల 35 వేల మంది రైతులకు రూ.20,617 కోట్లతో రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రైతులు పండించిన పంటకు ఆనాటి సీఎం గిట్టుబాటు ధర ఇవ్వలేదు. రూ. 36 వేల కోట్లతో రైతుకు నగదు బదిలీ చేశాం. సిద్దిపేటగడ్డమీదఅయినా సిరిసిల్ల అడ్డామీద అయినా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం” అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు.



## చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు కొత్త మార్గదర్శకాలు

హైదరాబాద్,: చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు కొత్త మార్గదర్శకాలను తెలంగాణ సర్కార్ విడుదల చేసింది. కొత్త పెన్షన్ల మంజూరుకు ఫీల్డ్ వెరిఫికేషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. దశలవారీగా కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించనుంది. వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా కలెక్టర్లను నియమించింది. గ్రామీణ ప్రాంతాల్లో మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించిం ది. మున్సిపల్ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అధికారులతో వెరిఫికేషన్‌ను తెలంగాణ సర్కార్ చేయనుంది. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించింది. చేయూత వెరిఫికేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ మొబైల్ యాప్ లోనే వెరిఫికేషన్ వివరాలు, అధికారుల రిమార్క్స్ నమోదు చేయనుంది. దరఖాస్తుదారుల నివాస ప్రాంతాల వారీగా డేటాను అధికారులకు అందజేయనుంది. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలను కచ్చితంగా అధికారులు పరిశీలించాలని స్పష్టం చేసింది. దరఖాస్తుతో సమర్పించిన పత్రాలనూ అధికారులు తనిఖీ చేయాలని తెలిపింది. అవసరమైన పత్రం సమర్పించ కపోతే.. వెరిఫికేషన్‌ను హోల్డ్‌లో పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొంది. పత్రం సమర్పించిన తర్వాతే వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది.




## సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్ వద్ద పాలిటెక్నిక్ విద్యార్థుల అరెస్ట్..

పాలిటెక్నిక్ విద్య ఉనికిని కోల్పోయేలా కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిన 97 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులను కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో కలిపే చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు కదం తొక్కుతున్నారు. రేవంత్ సర్కార్‌పై హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనల పర్వం కొనసాగుతోంది. శనివారం పాలిటెక్నిక్ విద్యార్థినులు సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్ వద్ద రోడ్డెక్కి కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన 97జీవోను రద్దు చేయాలని ఆందోళన చేపట్టారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలో రౌండప్ చేస్తోంది. కంటోన్మెంట్ సంగీత్ జంక్షన్ వద్ద నిరసన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థినులకు ఫోన్ చేసి మద్దతు తెలుపుతూ అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 97 రద్దు చేసేవరకు పాలిటెక్నిక్ విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని వారికి మరోసారి భరోసా ఇచ్చారు.



## తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా క్షీణించింది

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రపూరితంగానే భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చారని ధ్వజమెత్తారు. 22ఏతో మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ దగ్గర బీజేపీ మహాధర్నా చేపట్టింది. ఈ ధర్నాలో రాంచందర్ రావు పాల్గొని మాట్లాడారు. 22ఏ భూ భారతి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూ సంస్కరణల పేరుతో భూ భారతిని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని అన్నారు.

**22ఏ భూముల వ్యవహారంపై న్యాయ విచారణ జరపాలి..**

గతంలో 15 శాతం కమీషన్ ఉంటే.. ఇప్పుడు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. 22ఏ భూముల వ్యవహారంపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా క్షీణించిందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందూ దొందే అని రాంచందర్ రావు ఎద్దేవా చేశారు.

## సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు..

తెలంగాణ రాష్ట్ర శాసనసభ (అసెంబ్లీ), తెలంగాణ శాసన పరిషత్ (కౌన్సిల్) వర్షాకాల సమావేశాలకు వేళైంది. సెప్టెంబర్ 7వ తేదీ, సోమవారం నుంచి సెషన్ మొదలవ్వనుంది. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో శనివారం శాసన పరిషత్ సమావేశ మందిరంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సన్నాహక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ, మండలి వర్షాకాల సమావేశాలు సోమవారం నుంచి షురూ కానున్నాయి. అందుకని.. సమావేశాలను పకడ్బందీగా జరపాలన ప్రభుత్వం భావిస్తోంది. శనివారం ఇదే విషయమై శాసన సభాపతి గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు సన్నాహక సమావేశం నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయని తెలిపారు.



## జీవో 97పై అసెంబ్లీలో కొట్లాడుతం

### అగ్రహారం పాలిటెక్నిక్ విద్యార్థులకు కేటీఆర్ హామీ



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 5: పాలిటెక్నిక్ కళాశాలలను లేబర్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు తెచ్చిన జీవో నంబర్ 97 వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ఈ జీవో నంబర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 20 రోజులకుపైగా ఆందోళనలు చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అగ్రహారంలోని సిరిసిల్ల పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులు రోడ్డెకితే కేసులు పెడ్తామని ప్రభుత్వం భయపెట్టాలని చూస్తున్నదని, ఎలాంటి ఆందోళన చెందవద్దని వారికి ధైర్యం చెప్పారు. హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌తోపాటు సిరిసిల్ల, కరీంనగర్ తదితర పట్టణ ప్రాంతాల్లో విలువైన భూముల్లో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల ఆస్తులపై ప్రభు త్వం కన్నేసిందని ఆరోపిం చారు. పాలిటెక్నిక్ కళాశాలల వ్యవస్థను బలహీనపరిచి వాటి భూములను, ఆస్తులను ఇతర అవసరాలకు వినియోగించుకొనే ప్రయత్నాలను అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో జీవో 97 అంశాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా బలంగా ప్రస్తావిస్తారని తెలిపారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా, ఈ జిల్లా బిడ్డగా జీవో 97ను రద్దు చేసేదాకా, విద్యార్థుల సమస్యలు పరిషరించేదాకాఅండగానిలుస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులపై పోలీసులు కేసులు పెట్టినా, ఎలాంటి వేధింపులకు గురిచేసినా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదగా ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డును అందుకున్న సలీం షరీఫ్

### మూడు దశాబ్దాల అంకితభావానికి దక్కిన అరుదైన గౌరవం

కోదాడ, సెప్టెంబర్ 05 :విద్యా రంగంలో దాదాపు మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠశాల అభివృద్ధి, సమాజ భాగస్వామ్యం, పర్యావరణ పరిరక్షణలో విశిష్ట కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సలీం షరీఫ్ కు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులుగా మీదగా ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయుల అవార్డును అందుకోవడం జరిగింది. సందర్భంగా సలీం షరీఫ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. నాకు అవార్డు మరింత బాధ్యతను పెంచిందని ఈ సందర్భంగా అన్నారు.



## సంపాదకీయం

### విదేశీ వర్సిటీలు మనకెందుకు?

'హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్,ఎంఐటీ వంటి ప్రపంచ స్థాయి సంస్థల విద్యను పొందేలా చేయాలన్నదే నా సంకల్పం. చాలామంది నేతలుతమ పిల్లలనువిదేశాల్లో చదువు కోసం పంపాలని అనుకుంటారు.కానీ నేను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యను తెలంగాణకు తీసుకురావాలని అనుకుంటున్నాను. యువత భవిష్యత్తు, దేశనిర్మాణంఅనేవి రాజకీయాలకుఅతీతంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ యూనివర్సిటీల సందర్శన సందర్భంగా వ్యాఖ్యానించారు.విదేశీ విశ్వవిద్యాలయాలు మన దగ్గరకు వస్తే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. తద్వారా బ్రెయిన్ డ్రెయిన్‌ను అరికట్టవచ్చునని ప్రభుత్వం చెప్తున్నది. విద్యార్థులు విదేశాలకువెళ్లడానికి కారణంకేవ లం అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువు కోసమే కాదు. నాణ్యమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం అనే అంశాలతో ముడిపడి ఉన్నదనేది వాస్తవం. రాష్ట్రంలో వందేండ్లు పూర్తిచేసుకున్న ఘనమైన కీర్తి కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఉన్నది.తెలంగాణ సామాజిక,విద్య,సాంస్కృతిక,రాజకీయ చరిత్రలో ఈవర్సిటీ కీలకపాత్రపోషించింది.అనేకమందిమేధావు లు, శాస్త్రవేత్తలు,క్రీడాకారులు,పరిపాలకులు, ప్రజాప్రతిని ధులను ఈ విశ్వవిద్యాలయం తయారుచేసింది. దీనితోపాటు కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూలను బలోపేతం చేయకుండా విదేశీ విశ్వవిద్యాలయాలు అవసరమా? అనే మౌలిక ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది.ప్రపంచంలోని విదేశీ విద్య తెలంగాణకు వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందా? లేదా భారీ ఫీజులు చెల్లించగలిగే కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే పరిమితమవుతుందా? ప్రస్తుతం తెలంగాణలో 41 విశ్వవిద్యాలయ స్థాయి సంస్థలు ఉన్నాయి.వీటిలో 17రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, 8 కేంద్ర విశ్వవిద్యాలయాలు లేదా జాతీయ ప్రాధాన్యతా సంస్థలు, 16 ప్రైవేట్, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 2,198 కళాశాలలు కూడా ఉన్నాయి. ఇంత పెద్ద ఉన్నత విద్యావ్యవస్థ మన దగ్గర ఉన్నప్పుడు, దానిని మరింత బలోపేతం చేయడమా? లేదా ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను కొత్తగా తీసుకురావడమా?-ఈ రెండింటి మధ్య సమతుల్యతపై చర్చ జరుగాల్సిన అవసరం ఎంతో ఉన్నది.ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కేంబ్రిడ్జ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను మన దేశంలోకి ఆహ్వానించాలన్న చర్చ ఎప్పటినుంచో ఉన్నది. నూతన జాతీయ విద్యావిధానం2020లో కూడా ఉన్నత విద్య అంతర్జాతీయీకరణకు ప్రాధాన్యత ఇచ్చింది. యూజీసీ 2023లో విదేశీ ఉన్నత విద్యాసంస్థలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకొనేలా ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చింది.అయితే మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమితో కుదేలవుతున్న తరుణంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు స్వాగతం పలుకడంవల్ల అసలు ప్రయోజనం ఎవరికి? అనే ప్రశ్న కూడా ఉదయిస్తున్నది.తెలంగాణలో ఇప్పటికే ఉన్న ప్రైవేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చుకున్నాయి. అధిక ఫీజులు, డొనేషన్లు, వివిధ పేర్లతో వసూళ్లు సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మరో రూపంలో విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రవేశిస్తే విద్య మరింత ఖరీదైన వస్తువుగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన సహజమే. ప్రభుత్వ విద్యాసంస్థలు బలహీనపడుతున్నకొద్దీ వాటిపై ఆధారపడే పేద, మధ్యతరగతి విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలు, సంచార జాతులు, దళితులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలే ప్రధాన ఆధారం. అయితే విదేశీ వర్సిటీలు తెలంగాణలో ఏర్పాటైతే వాటిలో ఈ వర్గాల విద్యార్థులకు ఏ రకంగా విద్యను అందిస్తారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేదలకు ఇవ్వాలని ఉన్నా అమలు చేయలేని పాలకులు రేపు విదేశీ వర్సిటీల్లో ఈ వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్న మౌలికంగా ఎదురవుతున్నది.భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి, సమాన అవకాశాలకు పునాది వేసింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అమలవుతున్న రిజర్వేషన్ విధానం వెనుక చారిత్రక, సామాజిక అసమానతలను తగ్గించాలనే లక్ష్యం ఉన్నది.విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ఈ రాజ్యాంగ విలువలను అవి ఎలా అమలు చేస్తాయి. కేవలం విదేశీ బ్రాండ్ పేరుతో సంస్థలను తీసుకురావడం కాదు,అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కూడా నిర్ధారించాలి.విద్యను మార్కెట్‌కు అప్పగించి,పేద విద్యార్థులను బయట నిలబెట్టి ప్రపంచస్థాయి విద్యాసంస్థలు నిర్మించడం సామాజిక న్యాయం కాదు.విదేశీ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, ఫీజులవిషయంలో నియంత్రణలేకుండా వదిలేస్తే విద్యారంగంలో వాణిజ్యీకరణ మరింత వేగం పుంజుకొనే ప్రమాదం ఉన్నది. మన దగ్గర ఉన్న విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లకుండా, ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను బయట నుంచి దిగుమతి చేసుకోవడమే అభివృద్ధి నమూనా కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ వంటి వాటిని ముందుకు తీసుకువస్తున్నది. నైపుణ్యాభివృద్ధి అవసరమే. కానీ నైపుణ్యం నేర్చుకున్న తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు పరిశ్రమలతో అనుసంధానం ఎలా ఉంటుంది?విదేశీ వర్సిటీల నుంచి మంచి పద్ధతులను నేర్చుకోవచ్చు. అంతర్జాతీయ సహకారాన్ని పెంచుకోవచ్చు.

## భారం



బాధ బయటకు చెప్పుకుంటే
భారం తగ్గుతుందని అనుకోవడం అబద్ధం
మనసు విప్పి చెప్పిన మాటలు
మరో మనసులో విలువ కోల్పోతాయి
కన్నీళ్లు చూపిస్తేకొందరు
ఓదార్చినట్టే నటిస్తారు
కానీ... అదే కన్నీళ్లను
మన బలహీనతగా గుర్తుపెట్టుకుంటారు
మన గాయం చూపిస్తే
మందు వేసేవాళ్లు కొందరే
గాయం ఎంత లోతుందో చూసి
గుచ్చేవాళ్లు మాత్రం చాలామంది
అందుకే ప్రతి బాధకీ
ఒక ప్రేక్షకుడు అవసరం లేదు
కొన్ని కన్నీళ్లకు
దిండు మాత్రమే సాక్ష్యం
మనసులో మోసే భారం
ఎవరికి కనిపించకపోయినా
దాన్ని మోస్తూ నవ్వగలగడం
అసలైన ధైర్యానికి గుర్తు
ప్రపంచానికి మన బాధ చెప్పడం కాదు
మనల్ని మనమే అర్థం చేసుకోవాలి
పడిపోయిన చోటే ఏడవడం కాదు
అదే చోట నిలబడి నడవాలి
ఎందుకంటే...
మన కన్నీళ్ల విలువ తెలియని లోకంలో
మన గుండెను కాపాడుకోవడమే
కొన్నిసార్లు మనం తీసుకునే గొప్ప నిర్ణయం.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

## సంతోషం



సంతోషం కోరుకునే మనిషి
తనకు ఉన్నదానితో సంతృప్తి చెందాలి
ఎప్పటికీ తీరని కోరికలు
మనశ్శాంతిని దూరం చేస్తాయి
సంతృప్తి ఉన్న చోటే
నిజమైన ఆనందం ఉంటుంది
ఎంత సంపాదించినా ఇంకా కావాలనే ఆశ
మనసుకు ఎప్పటికీ విశ్రాంతి ఇవ్వదు
పక్కవాడి జీవితాన్ని చూసి
మన జీవితాన్ని తక్కువగా చూడకూడదు
మన దగ్గర ఉన్న చిన్న సంతోషాన్ని
గుర్తించగలిగితే అదే గొప్ప సంపద
అవసరానికి మించిన ఆశ
అనవసరమైన బాధను తెస్తుంది
కోరికల వెంట పరుగెత్తే జీవితానికి
కాలం కూడా క్షణంలా సరిపోదు
కానీ ఉన్నదానిలో ఆనందించే మనసుకు
ప్రతి క్షణం పండుగే అవుతుంది
డబ్బుతో వస్తువులు కొనగలం
కానీ మనశ్శాంతిని కొనలేం
ఎత్తైన భవనాల్లో జీవించినా
ఆనందం మనసులోనే పుడుతుంది
సంతోషం బయట వెతికితే దొరకదు
మన ఆలోచనల్లోనే దాని చిరునామా ఉంటుంది
కృతజ్ఞతతో చూసే కళ్లకు
ప్రతి రోజు ఒక వరమే
సంతృప్తిగా జీవించే హృదయానికి
చిన్నదైనా ప్రతి ఆనందం అమూల్యమే
కోరికలను తగ్గించుకున్న రోజున
జీవితం నిజంగా సంతోషమవుతుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

## యువతకు ఇచ్చిన హామీలేవీ?

### బీఆర్ఎస్ పోరుబాటలో యువ సమరభేరి

సికింద్రాబాద్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 05:యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'యువ సమరభేరి' కార్యక్రమంలో భాగంగా శనివారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, కళాశాల విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.



విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా భరోసా కార్డు అమలు చేయాలని, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో యువతకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్, దేశపాక శ్రీనివాస్, ఎర్ర విజయ్ శంకర్, రాజేందర్, నాగభూషణం, అబ్బాస్, అరుణ్‌గౌడ్, రాము అన్న, కుమార్ యాదవ్, వెంకట్‌బాబు, భాస్కర్, సాయి, అజయ్, సురేష్, జ్ఞానేశ్వర్, విజయ్‌పాల్, శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌గౌడ్, సీమ, నాగమ్మ, చిన్న, రంజిత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

నెల్లూరు, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 05:డాక్టర్ కొండూరు



హరినారాయణ రెడ్డి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం నెల్లూరు పోస్టల్ కాలనీ లోని హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కారించడం జరిగింది. ఈసందర్భంగా కంచి డోమినిక్ రెడ్డి, డాక్టర్ చీదరాల చెన్నయ్య, చంద్రాయుడు లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, కె.మురళీమోహన్ రాజు, వి బి.గురుమూర్తి, డాక్టర్ గుంజి నరసింహారావు, పాయసం వెంకటేశ్వర రావు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, ఎ.జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ద బాల అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 05:కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గల ఎన్టీఆర్ నగర్ పెద్ద బాల అంజన్ గౌడ్ జన్మదిన వేడుకలను బస్తీవాసులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నవబ్బా, నేమూరి సతీష్ గౌడ్, హరస్ మహేష్



కుమార్, బద్రి వెంకటరమణయ్యతో పాటు పలువురు బస్తీవాసులు పాల్గొన్నారు. పెద్ద బాల అంజన్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.

## మెట్టుగూడ డివిజన్ లో కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు

### ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు ?

సికింద్రాబాద్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 05:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో 1000



రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్‌లోఘనంగా సంబరాలు నిర్వహించారు.మెట్టుగూడ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదం సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి, టపాసులు కాల్చి కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బెన్న, సీనియర్ నాయకులు జలందర్ రెడ్డి, గుంటి కృష్ణ, రఘుపతి రెడ్డి, ధీర్ సింగ్, నర్సింహ నాయక్, ప్రభాకర్, జాక్, శ్రీనివాస్, నర్సింగ్, జిత్తు, లక్ష్మీనారాయణ, లింగం, పొట్టి శ్రీను, కంటయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే మహిళా నాయకురాళ్లు రమణి, భారతి, ఎలిజబెత్, రూత్ క్లారి, సుజాత, నిర్మల, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### బాటసింగారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్టు, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 5:ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాటసింగారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎర్రవెల్లి గౌరీ శంకరాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి సర్పంచ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, క్రీడా స్ఫూర్తిని విద్యార్థుల్లో పెంపొందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి విద్యే పునాది అని, ఉపాధ్యాయులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. టీచర్స్ డే సందర్భంగా విద్యార్థులు తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత గ్రామంగా ఇందువాసి

### ఇంటింటా స్పెషల్ డ్రైవ్.. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన



గట్టు జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 5:బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బడి బయట ఉన్న ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించి, విద్యకు దూరం కాకుండా చూడాలనే లక్ష్యంతో ఇందువాసి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఈడిగ లక్ష్మి ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలందరినీ ప్రతిరోజూ పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లలను కాటన్ సీడ్ తదితర ప్రమాదకర పనుల్లోకి పంపించవద్దని సూచించారు. చిన్నారుల చేత పనులు చేయించడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని, విద్యే వారికి మంచి భవిష్యత్తును అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే పిల్లలను పశువులు, గొర్రెలు, మేకలు మేపేందుకు పంపించకూడదని సూచించారు. ప్రతిరోజూ ఎండలో, బయట ప్రాంతాల్లో పిల్లలను పనులకు పంపడం వల్ల వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా ఉండాల్సిన ప్రదేశం పాఠశాలేనని తల్లిదండ్రులకు వివరించారు. ప్రతి చిన్నారి విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, ఇందువాసిని బాల కార్మిక రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పిల్లల పాఠశాల హాజరుశాతాన్ని పెంచేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడిగ లక్ష్మి, ఉప సర్పంచ్ తిమ్మప్ప, సీఆర్‌పీఎఫ్ ఈ. సుధీర్ గౌడ్, వీరన్న నాయుడు, యూత్ నాయకుడు నాగరాజు, ఎంవీ ఫౌండేషన్ గట్టు మండల ఇన్‌చార్జి కిరణ్ కుమార్, మొబిలైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం.




చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 05(జ్యోతి ప్రభంజనం): చిట్యాల లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తికి విశిష్ట గుర్తింపు తీసుకువచ్చిన భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ కె. శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. ఉపాధ్యాయుడిగా, విద్యావేత్తగా దేశానికి విశిష్ట సేవలందించిన ఆయన అనంతరం భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవలందించారని తెలిపారు. రాధాకృష్ణన్ జీవిత విశేషాలు, ఆయన విద్యా రంగానికి చేసిన సేవలు, ఆదర్శాలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి జ్ఞాన వెలుగులను పంచుతున్న ఉపాధ్యాయులందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల గణేష్.



చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 05(జ్యోతి ప్రభంజనం): తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 'సంచలనం' జాతీయ వార్తా పత్రిక చీఫ్ ఎడిటర్ బత్తుల గణేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బత్తుల గణేష్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతాయుతమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించిన జేఏసీ చైర్మన్ తొగరి కరుణాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. యూనియన్లు, క్లబ్బులు, అసోసియేషన్లు, అన్ని వర్గాల జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర కమిటీతో పాటు జిల్లా కమిటీలను మరింత బలోపేతం చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని గణేష్ పేర్కొన్నారు.

# పీఎంశ్రీ చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థి ఎన్నికలు.



చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 05(జ్యోతి ప్రభంజనం):చిట్యాల పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల నాయకత్వ విద్యార్థి9 ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల నాయకత్వంలోని వివిధ పదవులకు పోటీ చేసిన విద్యార్థి అభ్యర్థులకు బ్యాలెట్ పద్ధతిలో విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందుకోసం పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులు క్యూలైన్లలో నిలబడి తమకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేశారు. ఎన్నికల ప్రక్రియను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీల మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో వారు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాధాన్యత, ఓటు హక్కు విలువను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ఎన్నికలను నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. పాఠశాల హెడ్‌బాయ్‌గా ఎస్. రమేష్, హెడ్‌గర్ల్‌గా ఎన్. ప్రసన్న ఎన్నికయ్యారు. ఎన్నికైన విద్యార్థులకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

# న్యూ సైదాబాద్ కాలనీలో సీఐ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం



సైదాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 05:నేటి ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాబాద్ సీఐ చంద్ర మోహన్ సూచించారు. న్యూ సైదాబాద్ కాలనీలో సీఐ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో శనివారం సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసపూరిత పద్ధతులతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. గుర్తుతెలియని లింక్‌లను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం చేయరాదన్నారు. ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు, రుణాలు, పెట్టుబడులు, బహుమతులు, కేవైసీ అప్‌డేట్‌లు పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సీఐ చంద్ర మోహన్ పేర్కొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

### ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి,



మేడిపల్లి, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 5:ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక,ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులందరినీ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణను అందించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న విద్యా వాలంటీర్లకు వారి వేతనాలను ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ సమక్షంలో వాలంటీర్లకు మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వేతనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, నాయకులు సత్యనారాయణ, మధు,కృష్ణయ్య, నర్సింహులు, శివరాజు,కళ్యాణ్, కృష్ణస్వామి, పాండు, ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హరిచంద్ నాయక్ కుటుంబానికి న్యాయం చేయాలి

### అనుమానాస్పద మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### రూ.30 లక్షల పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం.. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలి

### కల్లు కాంపౌండ్ మూసివేయాలి.. విద్యుత్ వైర్ల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

### సీపీఎం హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం. బాలు నాయక్

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 05:చంపాపేట్ ప్రాంతంలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన మెగావత్



హరిచంద్ నాయక్ (48) కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని సీపీఎం హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎం. బాలు నాయక్ డిమాండ్ చేశారు. హరిచంద్ మృతిపై కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాలను నివృత్తి చేసేందుకు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని కోరారు.హరిచంద్ ఘటనకు ముందు ఎక్కడ ఉన్నారు? ఎవరితో ఉన్నారు? అనంతరం ఏం జరిగింది? ఆయనను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఎందుకు తరలించారు? అనే అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని బాలు నాయక్ అన్నారు. సీసీ కెమెరా దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, ఫోన్ కాల్ వివరాలు, వైద్య, పోస్టుమార్టం నివేదికలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 26న సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో చాంపాపేట్‌లోని కల్లు కాంపౌండ్ సమీపంలో హరిచంద్ కిందపడిపోయినట్లు సీపీఎం నాయకులు తెలిపారు. అనంతరం కొందరు వ్యక్తులు, ఆటో డ్రైవర్ కలిసి ఆయనను అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు దర్యాప్తు చేసి వాస్తవాలను తేల్చాలని కోరారు.ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఉన్నట్లయితే సంబంధిత కల్లు కాంపౌండ్‌ను పూర్తిగా మూసివేయాలని బాలు నాయక్ డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాల కంటే ఏ వ్యాపారమూ ముఖ్యమైనది కాదని స్పష్టం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా వేలాడుతున్నాయన్న ఆరోపణలపై విద్యుత్ శాఖ అధికారులు విచారణ జరిపి, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రూ.30 లక్షల పరిహారం ఇవ్వాలిహరిచంద్ కుటుంబానికి ప్రభుత్వం రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని సీపీఎం డిమాండ్ చేసింది. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది. నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం బాలాజీనగర్ ప్రాంతానికి చెందిన హరిచంద్ కుటుంబం సుమారు 20 ఏళ్ల క్రితం ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిందని తెలిపారు. వంట పనులు, వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో క్యాటరింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారని పేర్కొన్నారు.శనివారం శాంతియుత నిరసనహరిచంద్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నిర్వహించనున్న శాంతియుత నిరసన కార్యక్రమానికి కార్మికులు, ప్రజలు, గిరిజనులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎం. బాలు నాయక్ పిలుపునిచ్చారు. బ్రిడ్జి ప్రారంభోత్సవం నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు



ఏర్పాటు చేస్తున్నప్పటికీ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన నిర్వహిస్తామని తెలిపారు.హరిచంద్ మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి కుటుంబ సభ్యుల అనుమానాలను నివృత్తి చేయాలని సీఐ నాగరాజును సీపీఎం నాయకులు కోరారు. ఎవరిపైనైనా ఆరోపణలు ఉన్నట్లయితే ఆధారాలను పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిజాలు వెలుగులోకి వచ్చే వరకు పోరాటం"హరిచంద్ నాయక్ మృతిపై నిజానిజాలు వెలుగులోకి రావాలి. పేద కుటుంబానికి జీవనాధారమైన వ్యక్తిని కోల్పోయిన నేపథ్యంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలి. రూ.30 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలి. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన కల్లు కాంపౌండ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సీపీఎం పోరాటం కొనసాగిస్తుంది" అని ఎం. బాలు నాయక్ స్పష్టం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కోదాడ//నడిగూడెం, సెప్టెంబర్ 05: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులు కవిత, సునీతలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరినీ ఈ సందర్భంగా సన్మానించి బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని అన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక



కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని ప్రబోధిస్తాడు.. తీర్చిదిద్దుతాడు

### విద్యార్థులకు చిరు కానుకలు అందించిన విశ్రాంతి టీచర్ వెంకటేశ్వర్లు



గార్ల శిష్యుడికి గురువు బోధిస్తాడు, అపారమైన జ్ఞానాన్ని ప్రబోధిస్తాడని, శిష్యుడికి సరైన ఉపదేశం చేస్తూ అతన్ని అత్యున్నత స్థానం వైపు ప్రగతి మార్గంలో పయనింప చేస్తాడని విశ్రాంత టీచర్ బేతి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వీరస్వామి, సీతమ్మ దంపతుల ముద్దుబిడ్డడు, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే టీచర్స్ డే సందర్భంగా స్థానిక పట్టణ కేంద్రం జెండా బజార్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రామ్మోహన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించి సిబ్బందితో కలిసి విద్యార్థులకు చిరు కానుకలు పండ్లు పంపిణీ చేశారు. విద్య అనేది మనుషులందరి మధ్య సమైక్యతను పరిపూర్ణాత సిద్ధికి అన్వేషణ అంటూ రాధాకృష్ణ విద్యను నిర్వచించిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఉపాధ్యాయుడు ఒక కళాకారుడు తత్వవేత్త తాను ఒక వ్యక్తిత్వం కలిగి తనలోని అంతర్గత సృజనాత్మక శక్తి నిర్దేశించినప్పుడు మాత్రమే అతడు తన విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నెరవేర్చగలుగుతాడు అన్న రస్సెల్ మాటలను ఆయన వివరించారు. గురువుపై మనము భక్తి ప్రపత్తులు చూపితే వాటిని భగవంతుడి పట్ల చూపినట్లేనని, గురువు మాత్రం తాను భగవంతుడినని అనడు, భగవంతుడికి సమానుడని అసలే చెప్పడు, గురువు జ్ఞాన బిక్షపెడతాడని స్పష్టం చేశారు. ఆ పాఠశాలలో 44 మంది విద్యార్థులు బోధన సిబ్బంది గురుపూజోత్సవాన్ని కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు, తదుపరి దాత విశ్రాంత బేతి వెంకటేశ్వర్లు విద్యార్థులకు పెన్నులను, స్కిప్పింగ్ తాళ్లను, అరటి పళ్ళను బోధన సిబ్బందితోపాటుగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బోధన సిబ్బంది మంగీలాల్ పద్మ అనిత, బోధ నేతల సిబ్బంది రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగునిచ్చే దివ్వెలు.. పూజనీయులు

### టీచర్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో ఫ్రూట్స్ పంపిణీ

గార్ల కర్తవ్యంతో విద్యార్థులకు దిశ.. నిర్దేశం చేస్తూ క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పి దారి చూపిన టీచర్స్ సమాజానికి వెలుగునిచ్చే దివ్వలని, గురువులు పూజనీయులని ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి జన్మదిన పురస్కరించుకొని నిర్వహించే టీచర్స్ డే సందర్భంగా దాత విశ్రాంత ఉపాధ్యాయులు, కవి రచయిత వజ్రం వితరణ గావించిన, అరటి, బత్తాయి, యాపిల్స్, దానిమ్మ ఫ్రూట్స్ ను డాక్టర్ డాక్టర్ వినోద్,





రాష్ట్ర విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షులు జంపాల విశ్వ రేడియాలజిస్ట్ అశోక్ లతో పాటుగా ఆమె స్థానిక సిహెచ్సి ఆసుపత్రి రోగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ గురు శబ్దానికి అర్థం చీకటని పరి మార్చటం. విద్యార్థుల్లో జ్ఞానానందకారాన్ని పారద్రోలి జాతి నిర్మాణ మహా క్రతువులో గురుతర బాధ్యత పోషిస్తున్న వారి సేవలను స్మరించుకోవడానికి గురుపూజోత్సవం అన్నారు. తాను పాదుచేసిన మొక్క చీడపీడనులకు లోను కాకుండా కాచుకుంటూ, సౌష్టవంగా ఎదిగి మధుర ఫలాలు అందించాలని తాపత్రపడతాడు తోటమాలి, తరిచి చూస్తే అదే పనిని పాఠశాల తరగతి గదుల్లో వృత్తి నిబద్ధతతో నిర్వర్తించే ప్రతి గురువు సమాజానికి వనమాలి అన్నారు. సమకాలీన సమాజాన్ని అధ్యయనం చేసి ఆదర్శప్రాయమైన సమాజానికి మార్గ నిర్దేశనం టీచర్లు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి శ్యామ్, ఎడ్ల రాజేష్, ఎస్ ఎన్ ఓ లు వి స్వాతి, ఎం మేర్సీ, ఎస్/ఎన్ వినీల కే స్వాతి రజని, నరేష్ దేవరాజ్, ప్రదీప్ రెడ్డి ప్రీతి స్వాతి స్పందన అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి

### :చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్

### :సిసి రోడ్డు శంకుస్థాపన చేస్తున్న చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్.

కోదాడ, సెప్టెంబర్ 05: నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలకు వెళ్ళు రహదారిలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ స్థానిక సర్పంచి దున్నా శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర భారీనీటీపారుదల, పౌరసరవరా ల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన సమస్య వాగు తోపాటు డ్రైనేజీ కాలవలకు, రోడ్లుకు ప్రత్యేక నిధులు మంత్రి, ఎమ్మెల్యే మంజూరు చేస్తారన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీట ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, ఉప సర్పంచి ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, నాగారపు సరస్వతి రాము, బాణాల సతీష్ కుమార్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, చిల్లంచర్ల సత్యనారాయణ, బోళ్ల నర్సిరెడ్డి, కాసాని శివలింగం, శ్రీరాముల



శ్రీనివాస్, గుండు విజయ రామారావు, కాసాని శివకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు షేక్ జలీల్, టిడిపి నాయకులు బూరుగడ్డ తామస్, గ్రామస్తులు కొండా వెంకన్న, వందనపు సూరిబాబు, గంటేపంగు బుచ్చయ్య, కొత్తూరు శ్రీనివాస్, గంటేపంగు సురేషు, గంటేపంగు నాగేంద్రబాబు, వేంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులతో పాటుగా ధ్రువపత్రాలను సకాలంలో సమర్పించాలి

గార్ల ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు సకాలంలో ఆ, యా ధ్రువపత్రాలతో పాటుగా సకాలంలో సమర్పించాలని ఎంపీడీవో మంగమ్మ తెలిపారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ ప్రాంగణంలో బూత్ నెంబర్లు 191 బి ఎల్ ఓ తాళ్లూరి పద్మ, 192 కృష్ణవేణి,197 సరిత 198 పిడమర్తి రమేష్ బి ఎల్ ఓ లు ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న నోటీసుల స్వీకరణ పనితీరును పత్రాలను ఆమె పరిశీలించారు. బూత్ నెంబర్ 191 లో 10 నోటీస్ ఫారములు సమర్పించగా, బూత్ 197లో 7 రాగ, బూత్ నెంబర్ 198 లో 16 నోటీసుద్రోపత్రాలు, ఫారాలు6, 8, ఒక్కొక్కటి చొప్పున స్వీకరించారు. 6వ, ఫారం 18 సంవత్సరాలు నిండిన పౌరులు అప్లై చేసుకునేందుకు, 7వ, ఫారం వలసలు చేర్పులు, 8వ, ఫారం మిస్సింగ్ సంబంధించినవి. ఆయా ఫారాలను పౌరులు ఆవశ్యత ఆధారంగా వినియోగించవలసి ఉన్నది.

printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**